క్లుప్తంగా

ఆదర్శనీయుడు హెన్రీ డునాంట్

కర్నూలు(హాస్పిటల్): రెడ్‌క్రాస్ సంస్థ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డునాంట్ ఆదర్శనీయుడని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కర్నూలు జిల్లా చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి చెప్పారు. ఆ సొసైటీ కర్నూలు డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలులోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో జీన్ హెన్రీ డునాంట్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి బ్లడ్‌బ్యాంకులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కర్నూలు బ్రాంచ్ వైస్ చైర్మన్ డాక్టర్ మహేంద్రకుమార్, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గౌస్‌దేశాయ్‌ని గెలిపించండి

కర్నూలు(సెంట్రల్): పాణ్యం అసెంబ్లీ సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న డి.గౌస్‌దేశాయ్‌ని గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూరు ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం 32వ వార్డు పరిధిలోని ముజఫర్ నగర్‌లో ఆయన అభ్యర్థి గౌస్‌దేశాయ్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాగా పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు నేటి ఎన్నికల ప్రచారానికి రానున్నట్లు గౌస్‌దేశాయ్ తెలిపారు.

మాజీ సైనికుడి మృతి

కర్నూలు(అర్బన్): జిల్లాకు చెందిన మాజీ సైనికుడు (ఎయిర్‌ఫోర్స్) రామకృష్ణ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో మృతి చెందారని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్రా పేరయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎయిర్‌ఫోర్సులో రిటైర్డు అయిన అనంతరం ఆయన టీజీవీ గ్రూపులో 20 సంవత్సరాలు పనిచేశారన్నారు.

ఓటేసి ఆశీర్వదించండి

- న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండీ ఇంతియాజ్



ఇంతియాజ్‌ను అభినందిస్తున్న కర్నూలు నగర న్యాయవాదుల సంఘం నాయకులు

కర్నూలు (టౌన్): ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన తనకు ఓటేసి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి, మాజీ ఐఏఎస్ ఏఎండీ ఇంతియాజ్ కోరారు. బుధవారం స్థానిక నరసింగరావుపేటలోని చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్‌లో కర్నూలు నగర వైఎస్సార్‌సీపీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు సిద్రా సత్యనారాయణమ్మ, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బీవై రామయ్య, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ హాజరైన ఈ సమ్మేళనంలో ఏఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా న్యాయవాదులకు గౌరవ వేతనం ఇస్తున్నారన్నారు. అలాగే ఈ ప్రాంత అభివృద్ధి కోసం కర్నూలును న్యాయ రాజధానిగా ప్రకటించి, ఆ దిశగా అవసరమైన పనులు ముమ్మరం చేశారన్నారు. రాజధాని కల సాకారం కావాలంటే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు కర్నూలు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా పోటీ చేస్తున్న బీవై రామయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ కర్నూలు నగర న్యాయవాదుల సంఘం నాయకులు పుల్లారెడ్డి, సువర్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.



రాగూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు సిద్రా సత్యనారాయణమ్మ

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండీ ఇంతియాజ్, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షురాలు సిద్రా సత్యనారాయణమ్మ అన్నారు. బుధవారం స్థానిక 25 వ వార్డు పరిధిలోని రాగూరు నగర్‌లో అమె ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న మేనిఫెస్టో కరపత్రాలు ఇంటింటికి అందజేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గడ్డం రామకృష్ణ, ఓసీఎం, రంగరాజు, కన్వీనర్లు సుధారాణి ఇబ్రహీం, శ్రీకాంత్, మద్దిలేటి, సునీల్, బజారి పాల్గొన్నారు.

మైనార్టీలు జగనన్నకు మద్దతుగా నిలవాలి

- ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో కుడా చైర్మన్ కోట్ల హర్ష, ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్

కర్నూలు (హాస్పిటల్): మంచి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మైనార్టీలందరూ ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని కోడుమూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్దన్‌రెడ్డి కోరారు. బుధవారం రాత్రి 38, 39, 40 వార్డు మామిదాలపాడు, మునగాలపాడు, మాసా మసీదులకు చెందిన మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో 40వ వార్డు కార్పొరేటర్ విక్రమసింహారెడ్డి, 39వ వార్డు కార్పొరేటర్ సాంబశివరావు, ఏపీ ఐడీసీ డైరెక్టర్ హనుమంతరెడ్డి పాటిల్, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు అలీ అహ్మద్, ముజమ్మిల్, ఎస్ఆర్‌టీ కళ్యాణ్ రెడ్డి, అస్లాం తదితరులు పాల్గొన్నారు .

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చస్తా

కర్నూలు సిటీ: కోడుమూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని.. ఎన్నికల్లో అండగా నిలబడాలని ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి కోరారు. బుధవారం కర్నూలు అర్బన్ మండల పరిధిలోని వార్డుల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా తమ బతుకుల్లో వెలుగులు తీసుకొచ్చిన వైఎస్‌జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుంటామని ఈసందర్భంగా పలు కుటుంబాలు వారితో పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సతీష్, కొత్తకోట ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి



మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కుడా చైర్మన్ కోట్ల హర్ష

పార్టీలకు అతీతంగా పథకాలు అందించామన్నారు. ఇలాంటి పారదర్శక పాలన మరో ఐదేళ్లు కొనసాగాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా బీవై రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని సతీస్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సాంబ శివరావు, జగన్ యాదవ్, కిరణ్, దత్తు యాదవ్, యాగంటి, ఈర్షద్, నారాయణ, సూరి, మెయిన్, ఇస్మాయిల్, అనీఫ్, రమణ, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

- ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

మళ్లీ వైఎస్సార్‌సీపీదే గెలుపు

కల్లూరు: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం తనయుడు కాటసాని శివనరసింహారెడ్డి, కార్పొరేటర్లు సుదర్శన్ రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, ఇతర నాయకులతో కలిసి కల్లూరు అర్బన్ 29, 30, 31వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశామన్నారు. చెప్పిన వాటితో పాటు చెప్పనవి కూడా ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేశామన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రతి పథకం కొనసాగాలంటే మరోసారి రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. తమ పార్టీ పాలనలో కల్లూరు అర్బన్ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేశామన్నారు. తాగునీటి కోసం



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ శ్రేణులతో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

తొమ్మిది ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంక్‌లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పే చంద్రబాబును నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, నాయకులు జయన్న, ఫిలిప్స్, శివారెడ్డి, హేమలత, అన్నపూర్ణమ్మ, తిరుపాల్, పెద్దన్న, కృష్ణారెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

రోజురోజుకు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో కి వలసలు పెరుగుతున్నాయి. బుధవారం కల్లూ రు అర్బన్ పరిధిలోని 29, 30వ వార్డులకు చెందిన టీడీపీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రఘు, గోపీనాథ్‌రెడ్డిలతో పాటు సుమారు 130 కుటుంబాలు శివారెడ్డి ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే కాటసాని, తనయుడు కాటసాని శివనరసింహారెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఓటు విలువైనది

కర్నూలు కల్చరల్: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు విలువైనదని..దీనిని ప్రతి ఓటరు వినియోగించుకోవాలని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ కాలనీలోని భరత మాత ఆలయంలో శ్రీ వరసిద్ధి వినాయక ప్రఖండ జన జాగరణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేదీన జరిగే సాధారణ ఎన్నికల్లో వంద శాతం ఓటర్లు ఓటు వేయాలని సూచించారు. సమావేశంలో వీహెచ్‌పీ రాష్ట్ర కోశాధికారి సందడి మహేశ్వర్, జిల్లా సహ కార్యదర్శి ఈపూరి నాగరాజు, జిల్లా మాతృశక్తి శక్తి సంయోజిక జంపాల రాధిక, జిల్లా లీగల్ ఉమాకాంత్‌రెడ్డి, నాయకులు మద్దిలేటి, శేషాచలపతి పాల్గొన్నారు.

స్వామి చిన్మయానంద జయంతి

కర్నూలు కల్చరల్: పూజ్య గురుదేవులు స్వామి చిన్మయానంద జయంతి వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. వీఆర్ కాలనీలోని చిన్మయ ప్రభావళిలో జరిగిన ఈకార్యక్రమాన్ని మిషన్ జిల్లా బాధ్యులు స్వామిని సుప్రేమానంద సరస్వతి, డీఎస్పీ మహబుబ్‌బాషా, చిన్మయ మిషన్ అధ్యక్షుడు ఐ.విజయకుమార్ రెడ్డి, కోశాధికారి రత్నప్రసాద్, కార్పొరేటర్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా చిన్మయానంద స్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం వేసవి శిక్షణా శిబిరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

FORMAT C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate	:	**KATASANI RAMBHUPAL REDDY** S/o K.Narasimha Reddy, H.No. 77/1-7-2-1A, M.S.Lakshmi Nagar KURNOOL- 518002.
Name of Political Party	:	**YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**
Name of Election	:	**AP LEGISLATIVE ASSEMBLY**
Name of Constituency	:	**138- Panyam Assembly Constituency**

I, **KATASANI RAMBHUPAL REDDY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my Criminal antecedents.

(A) Pending criminal case

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of Cases(s)	Section(s) of Acts concerned and brief description of offences(s)
1	Addl. Junior Civil Judge SPL Mobile Court KURNOOL.	470/2024 CV No.117/2014	Pending	171 (E) IPC Distributing the Amount Who were Getting Treatment in Govt. General Hospital in Kurnool

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date (s) of Orders(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- KATASANI RAMBHUPAL REDDY
138- PANYAM ASSEMBLY CONSTITUENCY.